# బుద్ధుని చివరి రోజులు



ఈమని శివనాగిరెడ్డి

ధర్మదీపం

# బుద్ధుని చివరి రోజులు

(భిక్షునానమోళి రచించిన **ది లైఫ్ ఆఫ్ ది బుద్ధ అకార్డింగ్ టు ది పాలీ కేనన్**, బుద్ధిస్ట్ పబ్లికేషన్ సొసైటీ, కాండీ, శ్రీలంక, 1995 రీప్రింట్ ఆధారంగా)

**ఈమని శివనాగిరెడ్డి**

**ధర్మదీపం ఫౌండేషన్**

**C/o** హైదరాబాద్ స్టడీ సర్కిల్

1-2-365/25సి, ఇందిరాపార్కు క్రాస్‌రోడ్డు,

దోమల్‌గూడ, హైదరాబాద్-500 029.

ఫోన్: 040-27635654.

# బుద్ధుని చివరి రోజులు

## Buddhuni Chivari Rojulu

**-ఈమని శివనాగిరెడ్డి**

**Emani Sivanagi Reddy**

ధర్మదీపం ప్రచురణ సంఖ్య: 9

**మొదటి ముద్రణ:** మే, 17, 2011

(2555వ బుద్ధజయంతి)

© ఈమని శివనాగిరెడ్డి

**కాపీలు:** 1000

**వెల:** ₹ 30.00

**మొదటి అట్టమీది బొమ్మ:**

బుద్ధుని మహాపరినిర్వాణశిల్పం, అజంతా

(29వ గుహ, క్రీ.శ. 6వ శతాబ్ది)

**టైప్ సెట్టింగ్:** మిసిమి (చిన్న) రమేష్, వేములు రాణి

**ముద్రణ:**

**కళాజ్యోతి ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

1-1-60/5, ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్,

ముషీరాబాద్, హైదరాబాద్-500 020.

ఫోన్: 040-27645536.

# బుద్ధుని చివరి రోజులు

రాజగృహంలోని గృధ్రకూట పర్వతం మీదున్న బుద్ధుని సందర్శించాడు వస్సకారుడు. అతడు తలవంచి, బుద్ధునికి నమస్కరించి బుద్ధునితో, 'అజాతశత్రు, వజ్జియులమీద యుద్ధానికి సన్నద్ధుడౌతున్నాడు. శక్తి సంపన్నులైన వారి దర్పమణచి, తుదముట్టించాలనుకొంటున్నాడు. అందుకు రాజు భగవానుని అనుమతి వేడుకొంటున్నాడు' అని తెలియజేశాడు.

విసనకర్ర వీస్తూ, సపర్యలు చేస్తూ బుద్దునికి వెనుకగా నిలబడి ఉన్న ఆనందునితో బుద్ధుడు 'ఆనందా! వజ్జిగణరాజ్యాల వారు తరచూ సమావేశమౌతుంటారా' అని అడిగాడు. 'అవును భగవాన్! వారు తరచూ సమావేశాలు ఏర్పాటు చేసుకోవటమే కాదు, శ్రద్ధాసక్తులతో వాటిలో పాల్గొంటున్నారు కూడా' అని బదులిచ్చాడు ఆనందుడు. 'అలా చేసినంత కాలం వారు పురోగమిస్తారే తప్ప వెనుకంజ వేయటంగానీ, పతనమవటం గానీ జరుగదు. ఆనందా! వారంతా ఒక కూటమిగా తమ విధులను నిర్వర్తిస్తూ, అందరూ కలసి సమావేశమౌతూ, సభలు జరుపుకొంటూ, చట్టప్రకారంగా నడుచుకుంటూ, చట్టాన్ని అతిక్రమించకుండా, చేసిన చట్టాలను రద్దు చేయకుండా, సంప్రదాయ బద్ధమైన న్యాయాన్ని గౌరవిస్తున్నంత కాలం, పెద్దల్ని గౌరవించి, వారి మాటలు వింటూ, వారి సంరక్షణను బాధ్యతగా నెరపుతున్నంతకాలం, వారు స్త్రీలను, ఆడ పిల్లలను ఎత్తుకు పోవడం, బలత్కారం చేయడంలాంటి పాపకార్యాలకు పాల్పడనంత కాలం, ఊరూవాడల్లోని వారి పూజా గృహాలను గౌరవించినంత కాలం, వారి దేశంలో నివాసముంటున్న అర్హంతులకు రక్షణ కల్పిస్తూ, వారి విశ్వాసాలను, ఆచరణలనూ కాపాడుతున్నంత కాలం వజ్జీయుల పురోగమనానికి ఎలాంటి ఆటంకం కలుగదు' అన్నాడు బుద్ధుడు.

బుద్ధుడు వస్సకారునితో 'ఓ బ్రాహ్మణా, నేను వైశాలీలోని శారందద చేతియంలో నున్నపుడు వజ్జీయులకు పతనం నుంచి బయటపడే ఏడు నియమాలను తెలిపాను.

ఈ నియమాలను వారు పాటించినంతకాలం అభివృద్ధిపథంలో పయనిస్తారే తప్ప వెనుకంజ వేయరు.'

బుద్ధుని మాటలకు సంతృప్తి చెందిన వస్సకారుడు వందనాలర్పించి, తిరుగు ప్రయాణమయ్యాడు. వస్సకారుడు వెళ్లగానే బుద్ధుడు, ఆనందుని పిలిచి, రాజగృహంలోనూ, చుట్టుపక్కలా ఉన్న భిక్షువులనందరినీ సమావేశపరచమన్నాడు. భిక్షువులంతా సమావేశమవగానే బుద్ధుడు వారినుద్దేశించి, 'ధర్మ పతనాన్ని నిరోధించే ఏడు నియమాలను చెబుతాను. శ్రద్ధగా విని ఆచరించ'మన్నాడు. 'అలాగే భగవాన్' అన్నారు భిక్షువులందరూ.

అపుడు బుద్ధుడు ఇలా చెప్పాడు: 'సంఘంలోని భిక్షువులందరూ కలసి తరచూ సమావేశాలు జరుపుకొంటూ, కలసి పాల్గొంటూ, కలసి విధులనన్నింటినీ నిర్వర్తిస్తున్నంత కాలం, అప్పటికే అమలులో నున్న నియమాలను గౌరవ భావంతో పాటిస్తూ ఆచరణలో ఉన్న నియమాలను రద్దు చేయకుండా, లేని నియమాలను అమలు చేయకుండా ఉన్నంతకాలం, ఇల్లు వదలి, దీక్ష తీసుకొని, ఎప్పట్నించో భిక్షువులుగా ఉంటూ, తండ్రుల్లా సంఘాలను నడిపిస్తున్న అనుభవజ్ఞులైన పెద్దల మాటలను గౌరవిస్తున్నంతకాలం, సంసారచక్రంలో ఇరుక్కోటానికి మూల కారణమైన తృష్ణకు గురి కానంతకాలం, అడవుల్లో ఒంటరిగా నివసిస్తున్నంతకాలం, అంతవరకూ వారి సహవాసాన్ని కోరుకోని సహచరులను ఆకర్షించేట్లు, ఇప్పటికే భిక్షువులతో చేరి పరమ పవిత్రమైన జీవనాన్ని గడుపుతున్న సహచరులు మరింత సుఖంగా ఉండేట్లు 'స్మృతి'ని (ఎరుక, జాగరూకత: Mindfulness) ఆచరిస్తూ ఉన్నంత కాలం, భిక్షువులు ధార్మిక ప్రగతిని సాధిస్తారే తప్ప పతనం కార'ని చెప్పాడు.

ధర్మ పతనాన్ని నిరోధించుకోవటానికి మరో ఏడు నియమాలను బుద్ధుడు బోధించాడు. అవి: 'ఊసుపోని (తిరచ్చానకరా) కబుర్లలో మునిగి సంతోషంలో తేలియాడనంతకాలం, చెడు కోరికలు, చెడు స్నేహితుల బారిన పడనంతకాలం, శాశ్వతానందాన్ని కలిగించే మార్గాన్ని ప్రారంభ దశలోనో, మధ్యలోనో వదిలి వేయనంతకాలం, భిక్షువులు ధార్మిక ప్రగతి పథంలో ముందుకు సాగుతూ,

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Buddhuni+Chivari+Rojulu](http://kinige.com/book/Buddhuni+Chivari+Rojulu)**

* * *